

మగ్గం వర్క్‌లో శిక్షణ పొందుతున్న యువతులు

బైక్ రిపేరింగ్ శిక్షణలో పొందుతున్న యువకులు

బ్యూటీషియన్ శిక్షణలో పొందుతున్న యువతులు

ఉపాధికి.. బాటలు!

- ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నిరుద్యోగులకు స్వయం ఉపాధిలో శిక్షణ
- 2007లో ఉట్నూర్‌లోని కొమురంభీం ప్రాంగణంలో గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటు
- కోట్లాది రూపాయలతో శిక్షణ తరగతుల భవన నిర్మాణం
- వివిధ అంశాలలో చేతి వృత్తులపై శిక్షణ తరగతులు
- 30 రోజుల శిక్షణ సమయంలో ఉచిత వసతితో పాటు భోజన సౌకర్యం
- ఇప్పటికే ఈ శిక్షణ కేంద్రం ద్వారా వేలాది మందికి ఉపాధి
- గ్రామీణ యువతకు ఉపాధి మార్గం చూపించే దిశగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడుగులు

ఉట్నూర్, జూన్ 30: బ్యాంకు అంటే రుణాలు ఇవ్వడం, వసూళ్లు చేసుకోవడం, ప్రజలకు లావాదేవీలు నిర్వహించడం మాత్రమే కాదు, గ్రామీణ యువతకు ఉపాధి మార్గం చూపించే పరిశ్రమగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడుగులు వేస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణను కల్పించి ఉపాధి కల్పించే దిశగా బాటలు వేసింది. ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2007లో ఉట్నూర్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. కోట్లాది రూపాయలతో మంచి భవనం నిర్మించడంతో పాటు ఉత్తమ శిక్షణలు అందించే దిశగా కృషి చేస్తున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత యువకులు చదువుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థలో ప్రత్యేకంగా ఇస్తున్న వృత్తి శిక్షణల పై గురి పెడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు దేవుడు ఎరుగు కాని ఉపాధి శిక్షణలు పొందుతే స్వయం ఉపాధి పొందవచ్చని భావిస్తున్నారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా ఇప్పటికే వేలాది మంది యువతి యువకులు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందుతున్నారు.

అన్ని చేతి వృత్తులే..

నేటి యుగంలో చేతి వృత్తుల ద్వారా ఎన్నో అవకాశాలు లభిస్తున్నాయి. బ్యూటీషియన్, మగ్గంవర్క్, టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, హౌజ్‌వైరింగ్, ప్లంబింగ్, మోటర్ బైక్స్ రిపేరింగ్, సెల్‌ఫోన్స్ రిపేరింగ్, సీసీటీవీ ఇన్స్టాలేషన్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫి వృత్తి విద్య కోర్సులలో శిక్షణలు ఇస్తున్నారు.

నిరుద్యోగుల ఎంపిక, శిక్షణ

ఉమ్మడి జిల్లాలోని ఆసక్తి ఉన్న నిరుద్యోగులను ఎంపిక చేయడానికి గ్రామీణ శిక్షణ ఉపాధి సంస్థ డైరెక్టర్ ఆధ్వర్యంలో పత్రిక ప్రకటనలు చేస్తారు. పదవ తరగతి వరకు చదువుకుని ఇంటి వద్ద ఖాళీగా ఉంటున్న యువతీ, యువకులు స్వయం ఉపాధి రంగాలలో రాణించడానికి సంస్థ ద్వారా శిక్షణలు ఇస్తున్నారు. శిక్షణ ఇంటర్వ్యూకు హాజరయ్యే నిరుద్యోగులను ఎంపిక చేసి 30 రోజుల శిక్షణ ఆర్‌సెట్ భవనంలోనే కల్పించి భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారు. శిక్షణ పూర్తి అయ్యాక సర్టిఫికేట్ సైతం అందించి సమీపంలో ఉన్న బ్యాంకుల ద్వారా చేయూత అందించడానికి ఏర్పాట్లు కూడా అధికారులే చేపడుతున్నారు. శిక్షణకు వచ్చి, శిక్షణ పూర్తి చేసుకుని వెళ్లేటప్పుడు రానుపోను బస్సు చార్జీలు సైతం చెల్లిస్తూ నిరుద్యోగులకు అండగా నిలబడుతున్నారు. ఇప్పటి వరకు 315 శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసి 9,221 మంది నిరుద్యోగులకు శిక్షణలు ఇవ్వడం పూర్తి చేశారు. అందులో 7,620 మంది ఉద్యోగాలలో స్థిరపడగాచ, 6563 మంది స్వయం ఉపాధి రంగాలలో రాణిస్తుండగా 3,219 మందికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఆర్థిక సహాయం అందించారు.

ఆర్‌సెట్ ద్వారా సత్ఫలితాలు

: కుంర లక్ష్మణ్, డైరెక్టర్, ఆర్‌సెట్, ఉట్నూర్



స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకు సేవలు అందించడంతో పాటు గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బావించింది. 2007లో ఏర్పాటుచేసిన గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా సుమారు పదివేల మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి రంగాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఉత్తమ శిక్షకులతో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచిత భోజనం, వసతి కల్పించి నిరుద్యోగులకు బతుకుపై ఆశ కల్పిస్తున్నాం.



● ఉట్నూర్‌లోని ఎస్‌బీఐ ఉపాధి శిక్షణ సంస్థ భవనం

జూట్ బ్యాగ్ మేకింగ్‌తో ఉపాధి

: తొడసం లక్ష్మి, జంగాంప్ గ్రామం



ఉట్నూర్‌లోని కొమురంభీం ప్రాంగణంలో నెలకొల్పిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పూర్తి చేశాను. దీనిలో భాగంగా ప్రస్తుతం ఇంటి వద్ద ఉంటూ జూట్ బ్యాగులు తయారు చేసి ఉపాధి పొందుతున్నాను. అదేవిధంగా ఈ జూట్ బ్యాగుల తయారీలో మరికొందరికి కూడా శిక్షణ ఇస్తున్నా.

మోటార్‌బైక్ రిపేరింగ్ శిక్షణతో ఉపాధి

: శశాంక్, కుభీర్ మండలం



ఉట్నూర్‌లోని గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థలో ద్విచక్ర వాహనాల రిపేరింగ్ నేర్చుకున్నా. అంతేకాకుండా ప్రస్తుతం మా ఊరిలోనే మోటార్ బైక్‌ల రిపేరింగ్ షాప్ ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందుతున్నా. ఇందులో మరికొంత మందికి సైతం ఉపాధి కల్పిస్తున్నా.

టైలరింగ్‌తో ఎంతో ఉపాధి

: ఆత్రం మైనుబాయి, పాములవాడ, సిర్పూర్(యూ)



ఉట్నూర్‌లో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ శిక్షణ ఉపాధి సంస్థలో టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్నాను. ప్రస్తుతం మా ఊరిలో సుస్థిర జీవనోపాధుల అభివృద్ధి పథకం ద్వారా బ్యాంకు అధికారులు రుణం మంజూరు చేయడంతో షాప్ ఏర్పాటు చేసుకుని తాను ఉపాధి పొందుతు, మరి కొంత మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నా.

సంక్షిప్త సమాచారం

నేడు ఫిర్యాదుల విభాగం రద్దు

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 30: సోమవారం నిర్వహించనున్న ప్రజాఫిర్యాదుల విభాగం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షిషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రజా ఫిర్యాదుల విభాగం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయం గ్రహించి ప్రజాఫిర్యాదుల విభాగం కార్య క్రమానికి రావద్దని సూచించారు. తిరిగి మళ్లీ వచ్చే సోమవారం యధావిధిగా ప్రజా ఫిర్యాదుల విభాగం కొనసాగుతుందని తెలిపారు.

.. తాంసిలో మహా జనసభ

తాంసి, జూన్ 30: మండల కేంద్రంలో రైతు వేదికలో సోమవారం మహాజన సభను ఏర్పాటు చేస్తున్నట్లు సహకార సొసైటీ సీఈవో కేశవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలపై ఈ కార్యక్రమంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. తాంసి, భీంపూర్ మండలాలకు చెందిన రైతులు, యువకులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశాన్ని ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా ప్రత్యేక అధికారితో పాటు వివిధ శాఖల అధికారులు హాజరు కానున్నారని వివరించారు. సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ఇచ్చోడ, జూన్, 28: ఇచ్చోడ మండలకేంద్రంలోని పభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల కోసం అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో జూలై 2వ తేదీలోగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులను సమర్పించాలని కోరారు. ఇంగ్లీష్, తెలుగు, ఎకనామిక్స్, హిస్టరి, బాటనీ, జువాలజీ, కామర్స్ సబ్జెక్టులు బోధించేవారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జనరల్ అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో కనీసం 55 శాతం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. జూలై 3వ తేదీన ఆదిలాబాద్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే డెమో తరగతులకు ఒరిజనల్ ధ్రువపత్రాలతో హాజరవ్వాలని ఆయన సూచించారు.

'స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి'

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 30: స్వయం ఉపాధి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సాయి వైకుంఠ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్టు ఆధ్వర్యంలో టైలరింగ్, ఎంబ్రాయిడింగ్, మగ్గంలో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికేట్లను అందించారు. మహిళలు, యువతులకు స్వయం ఉపాధితో ఆయా రంగాల్లో రాణించేలా భవిష్యత్తు మరిన్ని ఉచిత శిక్షణలను అందిస్తామన్నారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

● ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన జనం - ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు



ఉట్నూర్‌లో రాథోడ్ రమేష్ అంతిమయాత్రలో పాల్గొన్న జనం



నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే పాయల శంకర్

ఉట్నూర్, జూన్ 30: దివంగత మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అంత్యక్రియలకు భారీగా జనం తరలివచ్చారు. అశ్రునైనాల మధ్య ఎక్స్‌రోడ్డు సమీపంలోని రాథోడ్ రమేష్ వ్యవసాయ క్షేత్రంలో దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఆదివారం ఉదయత్ పూర్వం అర్థరాత్రి రెండున్నర గంటలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఉట్నూర్ మండల కేంద్రంలోని రాథోడ్ రమేష్ స్వగృహానికి చేరుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనవెంట ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ఉన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో తన వెన్న ఉండి నడిపించిన మహానీయుడని అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. రాథోడ్ రమేష్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం తన అనుభవాలను తెలుపుతు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆదివారం ఉదయం ఉమ్మడి జిల్లాలోని ప్రజలు తండోపతండాలుగా ఉట్నూర్‌లోని రాథోడ్ నివాసానికి తరలివస్తుండడంతో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ రాథోడ్ రమేష్ పార్థీవా దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ ఉన్న రాథోడ్ సతీమణి మాజీ ఎమ్మెల్యే సుమన్‌రాథోడ్‌ని ఓదార్చారు. బీజేపీ శాసనసభ పక్షానేత మహేశ్వర్‌రెడ్డి, సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌రావు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మిలు హాజరై నివాళులర్పించారు.



అంతిమయాత్రలో పాల్గొన్న ఎంపీ, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు, తదితరులు

● అంతిమయాత్రలో భారీగా జనం

రాథోడ్ రమేష్ అంతిమయాత్రలో భారీగా జనం తరలివచ్చారు. అంగడిబజార్ సమీపంలో ఉన్న రాథోడ్‌స్వగృహం నుంచి అంతిమయాత్ర ప్రారంభించారు. కుమారులు ఇద్దరు రాథోడ్ రితేష్, రాథోడ్ రాహుల్‌లు పాడే మోశారు. అదేవిధంగా ఎంపీలు ఈటెల రాజేందర్, గోడంనగేష్, మాజీ మంత్రి ఐకేరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఉ ట్నూర్ పట్టణంలోని జగ్జీవన్ చౌక్, అంబేద్కర్ చౌక్, పాత ఉట్నూర్, కొమురంభీం ప్రాంగణం, పూలాజీబాబా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సి తుకారాం చౌక్ ఎక్స్‌రోడ్‌ల మీదుగా రాథోడ్ రమేష్ అంతిమయాత్ర ఎక్స్‌రోడ్ సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రానికి చేరుకుంది. అక్కడ లంబాడి గిరిజనుల సంప్రదాయ ప్రకారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, జడ్పీటీసీలు గోక గణేష్‌రెడ్డి, రాథోడ్ చారులత, తదితరులు పాల్గొన్నారు. టీపీటీఎఫ్ కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావు ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం నిర్వహించారు.

● రాథోడ్ రమేష్ మృతి తీరని లోటు : ఎమ్మెల్యే అనిల్

నేరడిగొండ: మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ మృతి తీరని లోటని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. ఆదివారం నేతలతో కలిసి అంతిమయాత్రలో పాల్గొని వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత రాథోడ్ రమేష్ అకాల మరణం పొందడం చాలా బాధకరమన్నారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అంతిమయాత్రలో పాల్గొని ముందుగా తన మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ నేతలతో కలిసి అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన పలు పదవుల్లో జిల్లాకు చేసిన సేవలను స్మరించుకున్నారు.

రైతులకు భూమారెడ్డి సేవలు అభినందనీయం

● డీసీసీబీ చైర్మన్ రెడ్డి భోజారెడ్డి

తలమడుగు, జూన్ 30: రైతు అభివృద్ధి కోసం సీఈవో భూమారెడ్డి చేసిన సేవలు అభినందనీయమని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఝరి సహకార సంఘం సీఈవో బొండ్ల భూమారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ భోజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఝరి సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడంతో భూమారెడ్డి చేసిన సేవలు అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులకు, రుణాలతో పాటు సకాలంలో ఎరువులు అందించారన్నారు. అంతేకాకుండా ఝరి సహకార సంఘం ద్వారా రైతులకు, గ్రామస్థులకు బ్యాంకింగ్ సదుపాయం చేసి ఎంతో కృషి చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఝరి సహకార సంఘం చిన్నదైనప్పటికీ లాభాల బాటలో నడుస్తుందన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఇందులో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బ్యాంకు మేనేజర్ రవి యాదవ్‌కుమార్, సీఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు పండరి, ప్రధాన కార్యదర్శి మోతె శ్రీనివాస్, ఝరి సంఘం చైర్మన్ వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్ పెందుర వనమాల, గ్రామస్తులు నారాయణరెడ్డి, తూమ్ రాంరెడ్డి, నరసింగరావు, సహకార సంఘం ఉద్యోగులు నారాయణరెడ్డి, సాగర్, గంగయ్య, భీమ్రావు, సత్యనారాయణ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన ఝరి సీఈవో భూమారెడ్డిని సన్మానిస్తున్న సీఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు



చిన్నారులతో కలిసి గ్రామదేవతలకు నీళ్లుపోయడానికి వెళుతున్న మహిళలు

వర్షాలు కురవాలని మహిళల పూజలు

తాంసి, జూన్ 30: గత పది రోజుల నుంచి వర్షాలు మొండికేసాయి. దీంతో పంటపొలాల్లో వేసిన విత్తనాల మొలక దశలో ఎండిపోవడంతో తాంసి మండలంలో ఆదివారం ఆయా గ్రామాలకు చెందిన మహిళలు స్థానిక గ్రామ దేవతలకు గంగ నీళ్లతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. దీనిలో భాగంగా మండల కేంద్రమైన తాంసిలో చిన్నారుల మేళ తాళాలు, మహిళలు గంగనీళ్లతో గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. వర్షాలు కురవాలంటూ గ్రామ దేవతలను వేడుకున్నారు.

రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసా

● జిల్లా సహకార అధికారి బి.మోహన్



మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి మోహన్

నేరడిగొండ, జూన్ 30 : రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసాను ప్రభుత్వం అందించేందుకు నివేదికలను తయారు చేస్తుందని జిల్లా సహకార అధికారి బి.మోహన్ అన్నారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నేరడిగొండ ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రంలో గల రైతు వేదికలో రైతు భరోసా, రైతుబంధు పథకంపై రైతుల సలహాలు, సూచనలు తెలుసుకొనుట కోసం అత్యవసర మహాజన సభ నిర్వహించారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. రైతుల అభిప్రాయాలను పై అధికారులకు పంపించడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి బి.మోహన్ అన్నారు. సమావేశం లో ఆడిట్ సూపరింటెండెంట్ ముజఫర్ హుస్సేన్, సహకార సంఘం అధ్యక్షులు సాబ్లెకిషోర్‌సింగ్, ఉపాధ్యక్షుడు కలాలి వెంకటరమణ, సహకార సంఘం డైరెక్టర్లు అనుపట్ల సంజీవ్, బస్సీ గోపిచంద్, సహకార సంఘం సీఈవో బారే నాగభూషణం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ప్రిన్సిపాల్‌కు సన్మానం



ప్రిన్సిపాల్ భరద్వాజ దంపతులను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఆదిలాబాద్ రూరల్, జూన్ 30: ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ సంజయ్‌గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్స్‌పాల్ భరద్వాజ ఉద్యోగవిరమణ పొందారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన ఆయన 36 సంవత్సరాలుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ హోదాల్లో పనిచేశారు. సుదీర్ఘ సేవలందించిన ఆయనకు ఆదివారం పాలిటెక్నిక్ కళాశాలలో సన్మానసభను ఏర్పాటు చేశారు. కళాశాల యాజమాన్యం దంపతులకు వీడ్కోలు పలుకుతూ శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ : గంట పాటు ట్రాఫిక్‌జామ్



జాతీయ రహదారిపై స్తంభించిన వాహనాలు

నేరడిగొండ, జూన్ 30: ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న ఓ లారీని మరోలారీ వెనుక నుంచి ఢీకొట్టిన ఘటన ఆదివారం మండలకేంద్రంలోని సూర్య గార్డెన్ సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... ఆదిలాబాద్ నుంచి నిర్మల్‌వైపు వెళ్తున్న ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీ రోడ్డు పైన పార్కింగ్ చేసిన మరో వాహనం ఉండడంతో దాన్ని దాటే క్రమంలో మరోలారీ వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ఆ దారిగుండా వెళ్లే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గంట పాటు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడడంతో నిర్మల్ నుంచి ఆదిలాబాద్‌వైపు వెళ్లే జాతీయ రహదారి నుంచి రాకపోకలను మళ్లించారు. కొద్దిసేపటికి ఆ వాహనాలను పక్కకు తీయడంతో యథావిధిగా వాహనాల రాకపోకలు కొనసాగాయి.

రోడ్డు బురదమయం..



గుంతలమయంగా మారిన ఆసుపత్రి రహదారి

ఇచ్చోడ, జూన్, 30: ఇచ్చోడ ప్రభుత్వ ఆసుపత్రి రహదారి అధ్వానంగా మారింది. ఆసుపత్రి పక్కనే ఉన్న రహదారిపై నూతనంగా నిర్మించిన వంతెన ఎత్తు ఎక్కువ కావడంతో ఆసుపత్రికి వెళ్లే దారి చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారింది. దీంతో వర్షాకాలంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు పాట్లు తప్పడం లేదు. ఆసుపత్రి ముఖద్వారం నుంచి లోనికి వెళ్లే క్రమంలో ఎత్తు నుంచి కిందకు దిగే చోట మట్టి మొత్తం బురదమట్టి కావడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు జారిపడుతున్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రైతులకు అవసరమైన ఎరువులు
అందుబాటులో ఉన్నాయి

● జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

గుడిహత్నూర్, జూన్ 30: రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసాపై గుడిహత్నూర్ పీఏసీఎస్ ఛైర్మన్ ముండే సంజీవ్‌కుమార్ అధ్యక్షతన మహాజన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి రైతు భరోసాకు సంబంధించిన అభిప్రాయ సేకరణ చేపట్టారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయం సేకరణ చేపట్టడం జరిగిందని రైతుల అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు. రైతులకు సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదని రైతులు నకిలీ ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ అరుణ, ఏవో రేవతి, ఏఈవో వెంకట్రావ్, సీఈవో కేంద్రే పండరీ, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో శ్రీకాకుళం వాసి మృతి



మృతిచెందిన శ్రీకాకుళం వాసి

ఆదిలాబాద్ రూరల్, జూన్ 30: జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళంకు చెందిన ఓ వ్యక్తి మృతి చెందాడు. పొట్టకూటి కోసం మహారాష్ట్రలోని కిన్వట్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్న శ్రీకాకుళం వాసి బాలకృష్ణ ఆదిలా బాద్ రూరల్ మండలంలోని చందా (టీ) గ్రామంలో ఉన్న తమకు తెలిసిన వారి ఇంటికి వెళ్లాడు. అయితే తిరిగి ఆదివారం కిన్వట్‌కు ద్విచక్ర వాహనంపై బయలుదేరగా, చందా బైపాస్ వద్దబోర్డుకు ఢీకొని కిందపడడంతో తల కు తీవ్రగాయాలై మృతిచెందాడు.

'స్వయం ఉపాధి శిక్షణను వినియోగించుకోవాలి'

ఆదిలాబాద్ రూరల్, జూన్ 30: స్వయం ఉపాధి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సాయి వైకుంఠ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ రవి కిరణ్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్టు ఆధ్వర్యంలో టైలరింగ్, ఎంబ్రాయిడరి, మగ్గంలో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. మహిళలు, యువతులకు స్వయం ఉపాధితో ఆయా రంగాల్లో రాణించేలా భవిష్యత్తు మరిన్నీ ఉచిత శిక్షణాలను అందిస్తామని అన్నారు.

గుట్కా విక్రయదారులపై కేసు

ఆదిలాబాద్ రూరల్, జూన్ 30: నిషేధించిన గుట్కాను తరలిస్తున్న ముగ్గురిని టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశా రు. ఖుర్షిద్‌నగర్‌కు చెందిన షేక్ సమీ, ఇమ్రాన్ ఖాన్, షేక్ మోహిసిన్ స్థానిక అస్లం ట్రేడర్స్ నుంచి కొనుగోలు చేసి తరలిస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న సీఐ అశోక్ వారిని తనిఖీచేసి గుట్కాను స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,300 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు..

వైన్‌షాపులో విక్రయదారుడిని బెదిరించి నగదు కాజేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ అశోక్ తెలిపారు. పట్టణానికి చెందిన ఆసిఫ్ ఉదీన్ ఖురేషి శనివారం రాత్రి శ్రీనివాస వైన్స్‌లోకి వెళ్లి కౌంటర్‌లో ఉన్న వ్యక్తిని బెదిరించి రూ.3 వేలు కాజేసి పరారయ్యాడు. కేసు నమోదు చేశామన్నారు.

టీం ఇండియాకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 30: టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడంతో మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీం ఇండియాకు శుభాకాంక్షలు తెలిపారు. భారత ఆటగాళ్లుచూపిన క్రీడా స్ఫూర్తి అభినందనీయమని పేర్కొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



ఆరోగ్య మందిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

దహెగాం, జూన్ 30: మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించా లని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆరోగ్య మంది రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పతిలో గర్భిణులకు సాధారణ కాన్పు చేయడానికే ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. నూతనంగా ప్రారంభించిన వైద్య ఆరోగ్య మందిరంలో 24 గంటలు వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ భవనాన్ని రూ.1.56 కోట్లతో నిర్మించినట్లు చెప్పారు. సిబ్బంది కొరతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్క రించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిగౌడ్, వైస్ చైర్మన్ ధనుంజయ్, ఎంపీటీసీ జయలక్ష్మి, వైద్యాధికారి అశ్విని, సంజీవ్, మల్లేష్, సత్యనారాయణ, ప్రదీప్, సురేష్, గంగన్న పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కాగజ్‌నగర్, జూన్ 30: కాగజ్‌నగర్ మండలం చింతగూడ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఆదివారం 1998-99 బ్యాచ్‌కు చెందిన ఎస్సెస్సీ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పుడు పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. సుమారు 25 ఏళ్ల అనంతరం కలుసుకుని చిన్ననాటి ఘటనలను గుర్తు చేసుకున్నారు.

ఘనంగా దత్తసాయి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

నిర్మల్ కల్చరల్, జూన్ 30: నిర్మల్ పట్టణం గండి రామన్న దత్తసాయి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు గురుమంచి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో గోపూజ, మహా గణపతి పూజ, అష్టోత్తర కలశాభిషేకం, దేవత హోమం, ఇత్యాది పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో చేశారు.

ఆదిలాబాద్‌లో శవం లభ్యం

ఆదిలాబాద్ రూరల్, జూన్ 30:ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ తోరణలో శనివారం రాత్రి లభించిన గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని స్థానిక రిమ్స్ మార్చురీలో భద్రపరిచినట్లు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ అశోక్ తెలిపారు. వృద్ధుడి వయసు సుమారు 50 నుంచి 55 మధ్యలో ఉంటుందని, బ్లాక్ కలర్ ప్యాంటు ఉందన్నారు. మృతదేహాన్ని గుర్తించిన వారు సంబంధిత ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. సంబంధీకులు ఎవరు రాకపోతే అంత్యక్రియల కోసం శవాన్ని పురపాలక సంఘానికి అప్పగిస్తామన్నారు.

పొచ్చెర జలపాతం అందాలు తిలకించిన పర్యాటకులు

బోథ్, జూన్ 30: మండలంలోని పొచ్చెర జలపాతం వద్ద ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. జలపాతానికి కొత్తగా నీరు వచ్చి చేరుతుండటంతో పర్యాటకులు జలపాతం అందాలను తిలకించేందుకు భారీగా తరలివచ్చారు. జలపాతం వద్ద పర్యాటక శోభ కనిపించింది.

దొంగలను పట్టుకున్న గ్రామస్థులు

జైనథ్, జూన్ 30: ఆదిలాబాద్ జైనథ్ మండలంలోని తర్నం గ్రామంలో శ్రీమురళీకృష్ణ ఆలయంలో దొంగతనానికి యత్నించిన ఇద్దరు దొంగలను స్థానికులు పట్టుకున్నారు. ఆదివారం ఆలయంలోకి చొరబడ్డ ఇద్దరు దొంగలు ఆలయంలో చోరీకి యత్నిస్తుండగా స్థానికులు గమనించి దొంగలను పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. కాగా దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు ఎవరు ఎక్కడి వారని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

పత్తిపైనే ఆశలు



ఈ ఏడాది వానాకాంలో రైతులు పత్తి పంటపైనే ఆశలు పెట్టుకున్నారు. నెల ప్రారంభం నుంచి అడపాదడపా కురిసిన వర్షాలకు దుక్కులు చేసి రైతులు పత్తి విత్తనాలు పెట్టారు. కాగా భారీ వర్షం మొదట్లో కురువక పోవడంతో విత్తనాలు పూర్తి స్థాయిలో మొలకెత్తలేదు.

- ఇప్పటికే 2.70 లక్షల ఎకరాల్లో సాగు
- లోటు వర్షపాతంతో
- పూర్తి స్థాయిలో మొలకెత్తని విత్తనాలు
- ఆందోళనలో అన్నదాతలు

కాగజ్‌నగర్ టౌన్, జూన్ 30: వాతవరణ ప్రతికూల పరిస్థితులు ఈ ఏడాది పత్తి పంటపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. విత్తుకునే సమయంలో అనావృష్టి మొక్కల ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారుతోంది. నెల రోజులుగా కురుస్తున్న అడపాదడపా వర్షాలకు జిల్లాలోని పలు చోట్ల రైతులు పత్తి విత్తనాలు పెట్టారు. భారీ వర్షాలు లేక పోవడంతో సగం మేర విత్తనాలు మొలక్తెలేదని రైతులు వాపోతున్నారు. మొలకెత్తిన విత్తనాలు సైతం వర్షం లేక పోవడంతో పత్తి మొక్కల్లో ఎదుగుదల లోపించిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో 3.4 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయాల్సి ఉండగా, ఇప్పటికే 2.70 లక్షల ఎకరాల్లో వేశారు. అలాగే వరి 58 వేల ఎకరాల్లో పం డిస్తారని అంచనా వేస్తున్నారు. ఈ వరి పంటకు ఆగస్టు వరకు సమ యం ఉన్నదని అధికారులు చెబుతున్నారు. కంది పంట కూడా 20 వేల ఎకరాలు వేయగా, జిల్లా వ్యాప్తంగా 38 వేల ఎకరాలు సాగు చేస్తా రు. ఇప్పటి వరకు జిల్లాలో సరైన వర్షాపాతం లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని చోట్ల రైతులు దుక్కులు దున్ని విత్తనాలు విత్తేందుకు సిద్ధం చేసుకున్నా వరుణుడు ముఖం చాటేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఈసారి ఇంకా వర్షాలు సరిపడా కురువక పోవడంతో ఆయా గ్రామాల్లో వరుణుడి కోసం రైతులు, ఆయా గ్రామాల ప్రజలు పూజలు చేస్తున్నారు. మరో వైపు కౌలు రైతులు కౌలు డబ్బులతో పాటు పెట్టుబడి పెట్టి ఆశగా ఎదురు చూస్తున్నారు. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి వర్షాల కోసం ఎదురు చూడడం రైతుల వంతుగా మారింది. పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితితో రైతులు దిగాలు చెందుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా ఈనెల 27 వరకు 10 మండలాల్లో వర్షాపాతం తక్కువ స్థాయిలో నమోదైంది. ఇప్పుడిప్పుడే వర్షాలు మొదలవుతున్నా యి. కేవలం లింగ పూర్ మండ లంలో గరిష్టంగా వర్షం ఉం డగా, జైనూరు, సి ర్పూర్ (యు), కెర మెరి మండలా ల్లో సాధారణంగా వర్షా పాతం ఉండగా, మిగిలిన మండ లాల్లో తక్కువ గా నూ, కాగజ్‌నగర్ లో సాధారణం కంటే తక్కువగాను నమోదైంది. ఈనెల 28 నుంచి వర్షాలు కొం త మేర మొదల య్యాయి. వాంకిడిలో 97.6, కెరమెరిలో 80.4, చింతలమానేపల్లిలో 79.6, సిర్పూర్(టి)లో 71.2, లింగాపూర్‌లో 68.2, ఆసిఫాబాద్‌లో 55.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బెజ్జూరులో 44.4, దహెగాంలో 40.4, కౌ టాలలో 39.8, తిర్యాణిలో 37.4, సిర్పూర్ (యు)లో 35.4, పెంచికల పేటలో 34.2, జైనూరులో 26.6, రెబ్బెనలో 13.0, కాగజ్‌నగర్‌లో 11.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

తలనొప్పిగా మారిన డంపింగ్ యార్డు



రాజుల్‌గూడ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డు

- దుర్గంధంతో ప్రజల అవస్థలు
- మరో చోట ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి

జైనూర్, జూన్ 30: పారిశుద్ధ్యం, పర్యావరణ పరిపరక్షణ కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు నిర్వాహణ అధికారులకు తల నొప్పిగా తయారైంది. మండలకేంద్రంలోని కాసు పటేల్‌గూడ, రాజుల్‌గూడ, కాలేజీగూడ వాసులు డంపింగ్ యార్డు దుర్వాసనను భరించలేక పోతున్నారు. వ్యవర్థ పదార్థాలను సక్రమంగా నిర్వర్తించడం ద్వార పర్యావరణం కాపాడుకోచ్చనే సదుద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లా వ్యాప్తంగా డంపింగ్ యార్డులను ఏర్పాటు చేశారు. జైనూరు మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గాను 26 గ్రామ డంపింగ్ యార్డులున్నాయి. ఈ మేజర్ గ్రామ పంచాయతీలో సుమారు6.282 మంది జనాభా ఉంది. రాగా మండల కేంద్రం సమీపంలో ఉన్న డంపింగ్ యార్డుతో ఆరోగ్య పరమైన సమస్యలు తలేత్తుతున్నాయని కాసుపటేల్‌గూడ ఆదివాసులు ఇదివరకే స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. డంపింగ్ యార్డును సత్వరమే తొలగించాలని కోరారు. జైనూర్ సమీపంలో ఉన్న డపింగ్ యార్డులో ఉన్న చెత్తాచెదారం, ప్లాస్టిక్‌లు, చికెన్ వ్యర్థ పదార్థాలతో దుర్గంధం భరించలేక పోతున్నామని తద్వార ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రంలో ప్రతి గురువారం వారాంతపు సంత కొనసాగుతోంది. ఈ సంతకు కెరమెరి, ఉట్నూరు, నార్నూరు, లింగాపూర్, సిర్పూర్(యు), జైనూర్ మండలాల ప్రజలు, వ్యాపారులు వస్తుంటారు. వ్యాపార సముదాయాల్లో పెరుకు ఎ ోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను పడేస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

● స్థలం కొరత..

మండల కేంద్రంలో స్థలం కొరత తీవ్రంగా ఉంది. మండల కేంద్రం చుట్టున ప్రభుత్వ భూమి అసలే లేదు. దీంతో ప్రస్తుత మున్న డంపింగ్‌యార్డును ఎక్కడ ఏర్పాటు చేయాలో అధికారులకు అంతుపట్టడం లేదు. స్థలం అందుబాటులో లేనందున డంపింగ్‌యార్డు సమస్య అధికారులకు తలనొప్పిగా తయారైంది. ఇదివరకే సంబంధిత అధికారులను డంపింగ్ యార్డు కోసం సంప్రదించామని మండల కేంద్రం చుట్టు ప్రభుత్వ భుమి లేదని సమాధానం ఇచ్చారని గ్రామ పంచాయతీ ఈవో ఉదయ్ రాంప్రసాద్ తెలిపారు. కాగా మండల కేంద్రం చుట్టూ అటవీభూమి ఉందని, అందులో డంపింగ్‌యార్డు కోసం కొంతస్థలం కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

దుర్వాసన భరించలేకపోతున్నాం..



డంపింగ్‌యార్డు పక్కనే కాసుపటేల్‌గూడ ఉంది. అదే విధంగా ప్రాథమిక, జిల్లాపరిషత్ పాఠశాలల నిర్వహణ కొనసాగుతోంది. దుర్గంధం మూలంగా అనారోగ్యం బారిన పడుతున్నాం. డంపింగ్‌యార్డు నిర్వాహణ గ్రామపం చాయతీకి దూరంగా ఏర్పాటు చేయాలి. అలా చేస్తే గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

- గున్వంత్‌రావ్, కాసుపటేల్‌గూడ

ఎమ్మెల్యే గెలుపుతో ముడుపు చెల్లించిన నాయకులు

పెంబి, జూన్ 30: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జుపటేల్ గెలిస్తే అడెల్లి పోచమ్మ, మావురాల ఎమ్మెల్యేకు మొక్కు కట్టిన పెంబి కాంగ్రెస్ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి తన మొక్కును ఆదివారం చెల్లించారు. పెంబి మండలానికి చెందిన 50 మంది మహిళలతో బస్సు యాత్ర చేసి మొక్కు చెల్లించుకున్నారు. ఆయన వెంట తులాల శంకర్, బోరె రమేష్, లింగన్న, మహిళలు ఉన్నారు.

గ్రామ దేవతలకు పూజలు

సారంగాపూర్, జూన్ 30: మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో మహిళలు ఆదివారం గ్రామ దేవ తలకు పూజలు చేశారు. ఈ నేపథ్యంలో మహిళలు నూతన వస్త్రాలను ధరించి డప్పు మేళాల మధ్య వీధులలో ఊరేగింపుగా వెళ్లి గంగానీళ్లతో గ్రామ దేవతలను శుభ్రపరిచి మొక్కులను మొక్కి ఏడాది పాటు గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవతలను వేడుకున్నారు. డప్పుమేళాలతో 3 కిలోమీటర్ల పాటు కాలినడకన వెళ్లి ఆలయంలో నైవేద్యంగా సమర్పించి సహపంక్తి భోజనాలను చేశారు.

అధికారులు సమస్యలు పరిష్కరించాలి

లింగాపూర్, జూన్ 30: అధికారులు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవా లని ఎంపీపీ అడె సవిత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ అడె సవిత అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు జవాబుదారీతనంతో పని చేస్తూ సేవ లందించాలని సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ రక్కుబాయి, వైస్ ఎంపీపీ ఆత్మరాం, ఎంపీటీసీ సలాం శేఖర్, ఎంపీడీవో రామేశ్వరం, ఎంపీవో ఉమర్ శరీఫ్ పాల్గొన్నారు.



మైనింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

మందమర్రిరూరల్(కాసిపేట), జూన్ 30: మైనింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామిలు అన్నారు. ఆదివారం సోమగూడెం భరత్ కాలనీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనింగ్ ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారి న్యాయమైన సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారు. కాసిపేట 1వ గని ఉపాధ్యక్షునిగా శ్రీహరి, కార్యదర్శిగా శంకరయ్య, సహాయ కార్యదర్శిగా ప్రశాంత్, ఇన్‌చార్జీగా శ్రీనివాస్, దినేష్, ఉదయ్, మహేందర్, జనరల్‌షిఫ్ట్ ఇన్‌చార్జీగా రాజు, వర్కుమెన్ ఇన్‌స్పెక్టర్‌గా రంజిత్‌కుమార్‌లను ఎన్నుకున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో మీనుగు లక్ష్మీనారాయణ, సహాయకార్యదర్శి రాజేందర్, సురేష్, కమిటీ సభ్యులు లింగయ్య, మహేష్ పాల్గొన్నారు.

ఆర్‌కే 6 మైనింగ్ స్టాఫ్ పిట్ కమిటీ

శ్రీరాంపూర్, జూన్ 30: శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే 6 మైనింగ్ స్టాఫ్ పిట్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా సమక్షంలో ఉపాధ్యక్షుడిగా మోతె రమేష్, కార్యదర్శిగా కిన్నెర చంద్రమౌళి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా కేదారి రమేష్, ఏ రిలే కార్యదర్శిగా ముద్దసాని అనుదీప్, బీ రిలే కార్యదర్శిగా బొడ్డు సాయికృష్ణ, సీ రిలే కార్యదర్శిగా తాళ్ల రవికుమార్, జనరల్ షిఫ్ట్ కార్యదర్శిగా బోయిన నర్సయ్యను ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా బాలకృష్ణ, ఏరియా కార్యదర్శి మారుపెల్లి బాపు, ఆర్‌కె 6 పిట్ కార్యదర్శి సంగం సదానందం పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా రాజశేఖర్



రాజశేఖర్

మందమర్రిటౌన్, జూన్ 30: టీబీజీకేఎస్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా మందమర్రి 1వ జోన్‌కు చెందిన ఓ రాజశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజశేఖర్ మూడు న్నర దశాబ్దాలుగా కార్మికుల సమస్యలపై పోరాటాలు చేశారు.

సింగరేణి సీఎండీకి 'ట్రీమ్యాన్ ఆఫ్ తెలంగాణ' అవార్డు

● ప్రదానం చేసిన గ్రీన్ మ్యాపుల్ సంస్థ



అవార్డు అందుకుంటున్న సీఎండీ బలరాం

శ్రీరాంపూర్/మందమర్రి టౌన్, జూన్ 30: సింగరేణి సీఎండీ బలరాం ఆదివారం మ్యాన్ ఆఫ్‌తెలంగాణ అవార్డును అందుకున్నారు. గతంలో సంస్థ పక్షాన, స్వయంగా పలు అవార్డులు పొందిన ఆయన తాజాగా ట్రీమ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు సొం తం చేసుకున్నారు. 2024 సంవత్సరానికిగాను హైదరాబాద్‌కు చెందిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ సంస్థ ఆదివారం హైదరాబాద్‌లో ఆయనకు అవార్డు ప్రదానం చేసింది. దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్ష ణకు కృషి చేస్తున్న ప్రభుత్వ, ప్రైవేటురంగ సంస్థలు, వ్యక్తులకు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ ప్రతి ఏడాది అవార్డులు అందజేస్తోంది. ఈ సందర్భంగా గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ ఎండీ అశుతోష్ వర్మ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆరు కోట్లకుపైగా మొక్కలు నాటిందని, అందులో సుమారు 18 వేల మొక్కలు సింగరేణి సీఎండీ ఎన్ బలరాం స్వయంగా నాటారని చెప్పారు. ఆరు జిల్లాల్లో 35 చిన్న అడవు లను సృష్టించారని, ఇది దేశంలోనే అత్యంత అరుదని కొనియాడారు. అనంతరం సింగరేణి సీఎండీ ఎన్ బలరాం మాట్లాడుతూ, తమ సంస్థ ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతున్నామన్నారు. పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగాఆ 2021-22 సంవత్సరంలో సింగరేణిని కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సీఎంపిడిఐ గుర్తించిందని తెలిపారు8. ప్రతి అడుగూ పచ్చదనం అనే నినాదంతో సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే ఆరు కోట్ల మొక్కలు నాటామని చెప్పారు. ఈ ఏడాది 40 లక్షల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. అలాగే తాను వ్యక్తిగతంగా మరో 2 వేల మొక్కలు నాటితే 20 వేల నాటినట్లవుతుందన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు పర్యావరణంపై మమకారం పెంచేలా సింగరేణి పాఠశాలల్లో పర్యావరణ సిలబస్ బోధిస్తూ, ప్రతీ క్లాస్‌లోనూ గ్రీన్ కెప్టెన్లను నియమిస్తున్న ట్లు తెలిపారు. తాను పొందిన అవార్డు సింగరేణీయులందరికీ స్ఫూర్తినిస్తుందని వివరించారు.


చేన్లకు ఎడ్ల బండి మీద వెళ్తున్న రైతులు, వ్యవసాయ కూలీలు


కాడెడ్లతో పంటచేనులో దుక్కి దున్నుతున్న రైతు(ఫైల్)


ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న దృశ్యం(ఫైల్)

కానరాని.. రైతు నేస్తాలు

» జిల్లాలో కనుమరుగవుతున్న కాడెడ్లు, ఎడ్ల బండ్లు
» పశు పోషణ భారమై.. ఆదరణ కోల్పోతున్న మూగజీవాలు
» రోజురోజుకూ పెరిగిపోతున్న యాంత్రీకరణ జీవన విధానమే ప్రధాన కారణం!!
» వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు
» తక్కువ సమయంలో ఎక్కువ పని జరగడంతో యంత్రాల వైపు రైతుల మొగ్గు

ముథోల్, జూన్ 30: వ్యవసాయ పనులకు వెన్నుదన్నుగా ఉండే కాడెడ్లు, ఎడ్ల బండ్లు క్రమేపి నేడు కనుమరుగవుతున్నాయి. పెరుగుతున్న యాంత్రీకరణ జీవన విధానం పశు పోషణ భారం వెరసి కాడెడ్లు ఎడ్ల బండ్ల ఆదరణ కోల్పోతున్నాయి.



వ్యవసాయం పనులు చేయాలంటే తప్పనిసరి కాడెడ్లు. ఎరువులు, పండించిన పంట ఉత్పత్తులు తీసుకెళ్లేందుకు, చుట్టాల ఇళ్లకు ఏ శుభకార్యానికైనా వెళ్లలంటే గతంలో ఎడ్ల బండ్లపైనే ప్రయాణం చేసేవారు. విత్తనం వేయాలన్న రైతులు యంత్రాలపై ఆధారపడేవారు. ఇప్పుడు గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనులు చేసుకునేందుకు రైతులు ఎక్కడో ఒక్క కాడెడ్లు ఉండడంతో రైతులు చిన్న చిన్న పనులు చేసుకోవాలన్న ఇబ్బందులు తప్పడం లేదు. ఒకప్పుడు పశువు లపేడను పంటకు ఎరువుగా ఉపయోగించేవారు. అదేవిధంగా పొలాల్లో నాలుగు, ఐదు సార్లు గుంటుకలు తిప్పి కలుపు తొలగించే వారు. అలాగే దుక్కి దున్నిన తర్వాత కాడెడ్లతో కరిగట్టు చేసేందుకు బురద గొర్రు తిప్పేవారు. అంతేకాకుండా పైరు పంటకు రాగానే కోసిన మొదలుకొని పంటను ఇంటికి తీసుకొచ్చేవరకు ఎడ్లు ఉపయోగించేవారు.

నేడు యంత్రాల ఉపయోగం

అనేక రంగాలతో పాటు వ్యవసాయ రంగంలోను యాంత్రీకరణ పెరిగిపోయింది. సాగులో భాగంగా నేడు వ్యవసాయానికి ఉపయోగపడే అనేక ఆధునిక యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. సాగులో ఎక్కడ చూసిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రధానంగా తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో పంటను సాగు చేయడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. పల్లెల్లో యంత్రాల వినియోగం రోజురోజుకు పెరుగుతుందని చెప్పుకోవచ్చు. అంతే కాకుండా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యంత్రాలను ప్రోత్సహిస్తున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ పని జరుగడంతో రైతులు కూడా యంత్రాలు ఉపయోగించేందుకు మొగ్గు చూపుతున్నారు.

భారంగా పశుపోషణ

ప్రస్తుతం మార్కెట్‌లో జత ఎడ్ల ఖరీదు రూ.లక్షకు పైగా పలుకుతుంది. దీనికి తోడు కరువు కాలంలో వాటి పోషణ భారమవుతుంది. సన్న, చిన్నకారు రైతులతో దున్నడం మొదలుకొని పంట చేతికచ్చేంత వరకు యాంత్రీకరణ సాయం తీసుకుంటున్నారు. దిగుబడులను ట్రాక్టర్‌తో తీసుకరావడం జరుగుతుంది. వీటి కారణంగా ఎడ్ల ఆవశ్యకత గ్రామాల్లో రోజురోజుకు తగ్గుతుంది. అడవులు తగ్గడంతో కూడా పశుపోషణ తగ్గడం కూడా ఒక కారణం అని చెప్పుకోవచ్చు. గతంలో ఖరీఫ్ పనులు మొదలైన నుంచి రైతులతో వడ్రంగుల ఇంటి ముం దు సందడి ఉండేది. కలపతో గొర్రు, నాగలి, ఎడ్ల బండి చక్రాలు, వాటికి అవసరమ య్యే విడి భాగాలు తయారు చేసేవారు దీంతో వడ్రంగులకు ఉపాధి లభించేది. అంతేకాకుండా ఏ పల్లెటూరికి వెళ్లిన గతంలో ప్రతీ ఇంటి ముందు పశువులు, కర్రతో తయారు చేసిన ఎడ్ల బండ్లు, వ్యవసాయ పనిముట్లు దర్శనం ఇచ్చేవి. ప్రస్తుత ఆధునిక కాలంలో ఆవేమీ లేకుండా పోతున్నాయి.



పాత రోజులే బాగుండేవి..
: పాండు రాథోడ్, రైతు, విట్టోలి తండా



పాత రోజులు బాగుండేవి. ప్రొద్దున ఎడ్లతో చేనుకు వెళ్లి దుక్కి దున్నడంతో పాటు సాయం కాలం ఎడ్లను మేపి చీకట్లో ఇంటికి వచ్చేవాళ్లం. దీంతో శారీరక శ్రమతో పాటు ఆరోగ్యంగా ఉండేవాళ్లం. ఇప్పుడు యంత్రాలు వచ్చాయి. అన్నీ మందులమయం. అప్పట్లో చేనుకు పశువుల ఎరువే బలం ఉండేది రానురాను కొత్త పద్ధతులు పాటించవలసి వచ్చింది. అడువులు తగ్గినవి, పశువులు తరిగినవి, ఇప్పుడు ఎంత దిగుబడి వచ్చినా నాటి పంటనే మేటి.

ఆ పాత రోజులే బాగుండేవి..
: దేవన్న, రైతు, బోరిగాం గ్రామం



పాత రోజులే బాగుండేవి. ప్రతీ పల్లెలో ప్రతి రైతు ఇంటి ముందు ఎడ్ల బండి ఉంటే ఒక ప్రత్యేక ఆకర్షణగా ఉండేది. ప్రతి ఇంటికి ఒకటి రెండు పశువులు ఉండేవి. వచ్చిన అతిథికి మజ్జిగ ఇచ్చి మర్యాద చేసేటోళ్లం ఇప్పుడు అక్కడక్కడా బండ్లు కనబడుతున్నాయి కానీ ఇనుముతో చేసిన బండ్లు, గ్రామానికి రెండు మూడు ఎడ్ల జతలు, కొన్ని పశువులు కనబడుతున్నాయి.

సంక్షిప్త సమాచారం

నేటి నుంచి జిల్లాలో 30వ పోలీసు యాక్ట్ : ఎస్పీ

నిర్మల్ కల్చరల్, జూన్ 30 : నిర్మల్ జిల్లాలో ఈ నెల 1నుంచి 31 వరకు 30వ పోలీసు చట్టాన్ని అమలు చేస్తున్నట్లు ఎస్పీ జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ చట్టం అమలు జరుగుతోందన్నారు. సబ్ డివిజన్ పోలీసు అధికారులు, పోలీసు ఉన్నతాధికారుల అనుమతి లేకుండా బహిరంగ సభలు, ఊరేగింపులు, ధర్నాలు జరపరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు కత్తులు, చాకులు, ప్రేలుడు తదితర వాటిని వాడరాదని ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు చేయవద్దని సూచించారు. లౌడ్ స్పీకర్లు, డీజేలు సైతం నిషేధమన్నారు. నిబంధనలు ఉల్లఘించే వారిపై 30 పోలీసు చట్టం 1861 క్రింద శిక్షార్హులని తెలిపారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

భైంసా రూరల్, జూన్ 30 : భైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా 2024-25 విద్యా సంవత్సరంలో అతిథి అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ తెలిపారు. పీజీ నందు 55 శాతం ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం ఉన్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషలలో రాజనీతి శాస్త్రం, వృక్షశాస్త్రం, చరిత్ర, రసాయన, జంతు శాస్త్రాలలో ఈ సబ్జెక్టులకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు 5వ తేదీన తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూకి హాజరు కాగలరని తెలిపారు.

టి20 వరల్డ్ కప్ భారత్ కైవసం పట్ల ఎమ్మెల్యే హర్షం

నిర్మల్ కల్చరల్, జూన్ 30: దక్షిణ ఆఫ్రికాపై భారత జట్టు అద్భుత విజయం సాధించి టి20 వరల్డ్ కప్ కైవసం చేసుకోవడం పట్ల బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హర్షం ప్రకటించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో భారత జట్టు ఆట గాళ్లను అభినందించారు. కృషి, పట్టుదలతో ప్రతిభ ప్రదర్శించి గొప్ప విజయం సాధించారని ప్రశంసించారు.

'ఉద్యోగ విరమణ రోజే బకాయిలు చెల్లించాలి'

నిర్మల్ కల్చరల్, జూన్ 30: ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ రోజే వారికి రావలసిన బకాయిలు చెల్లించి గౌరవంగా సాగనంపాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్. భూమన్న యాదవ్ కోరారు. ఆదివారం చిట్యాల హైస్కూల్ ఉపాధ్యాయుడు జి.పోతన్న పదవీ విరమణ కార్యక్రమానికి హాజరయ్యారు. అయనను ఎస్టీయూ సన్మానించింది. ఇందులో నాయకులు లక్ష్మణ్, ఎం.శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'9న కార్మికుల డిమాండ్స్‌డే'

నిర్మల్ కల్చరల్, జూన్ 30: ఈనెల 9న కార్మికుల డిమాండ్స్ డే జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వి.రాములు పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి డిమాండ్స్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని చెప్పారని అన్నారు.

కలుపుతీతకు కూలీల కొరత!

● జిల్లాలోని ఆయా గ్రామాల్లో రైతులకు తప్పని తిప్పలు ● అన్నదాతకు అదనపు భారంగా మారిన కూలీల చార్జీలు


పంటపొలంలో కలుపు తీస్తున్న మహిళా రైతులు

భైంసా, జూన్ 30: సాగుబడి రంగంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులతో అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. వరుణ దేవుడి కరుణ, కటాక్షలు అంతంత మాత్రంగానే ఉంటుండటంతో వాడిపోతున్న మొక్కలను కాపాడేందుకు తంటాలు పడుతున్న అన్నదాతలకు కలుపు మొక్కల బెడద మరిన్ని ఇబ్బందులను తెచ్చి పెడుతోంది. అంతేకాకుండా జిల్లాలోని ఆయా గ్రామాల్లో గల పంటచేలలో కలుపు మొక్క అధికమయ్యింది. ఈ క్రమంలో ఆయా పంటలలోని కలుపు మొక్కలను ఏరి వేసేందుకు కూలీల కొరత ఏర్పడింది. కలుపు మొక్కలను ఏరి వేసేందుకు కూలీలు దొరకక రైతన్న తీవ్రమైన ఇబ్బందులను ఎదర్కొంటున్నాడు. గత ఏడాది ప్రతికూల పరిస్థితులతో పంటలు దెబ్బతిని కోలుకోలేని విధంగా నష్టపోయామని, ఈ యేడాది ఉధృతంగానున్న కలుపు మొక్కల ప్రభావం పంటలపై పడే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే, ప్రస్తుతం లభ్యమవుతున్న కూలీలు కలుపుతీతకు ఒక్క రోజుకు గాను రూ.250 నుండి రూ. 300 వరకు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా పంటచేల వరకు కూలీల రాకపోకలు నిర్వహించేందుకుగాను ఆటోను ఏర్పాటు చేయాలని షరతును సైతం విధిస్తున్నారు. సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో కూలీ డబ్బులతో పాటుగా ఇతర పనుల కోసం రూ.20 నుంచి రూ.30 వరకు తీసుకుంటున్నారు. మరికొన్ని గ్రామాల్లోని రైతులు తమ గ్రామంలో కూలీల కొరత నెలకొని ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి ఆటోలలో కూలీలను తరలించుకవచ్చి కలుపుమొక్కలను ఏరిపిస్తున్నారంటే పరిస్థితి ఎంత వరకు వచ్చిందో చెప్పకుండానే తెలిసిపోతుంది.అసలే పెరిగిన సాగు వ్యయాలతో విలవిలలాడిపోతున్న అన్నదాతకు కలుపు మొక్కల ఏరివేత కూలీలు చార్జీలు అదనపు భారంగా మారుతున్నాయి.



కుభీర్‌లో మాట్లాడుతున్న చైర్మన్ గంగాచరణ్


ముథోల్‌లో అధికారులకు తన అభిప్రాయాన్ని తెలుపుతున్న రైతు

పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలి

● 'రైతు భరోసా'పై అభిప్రాయ సేకరణలో రైతులు

తానూర్, జూన్ 30: మండలకేంద్రం తానూర్‌లో ఆదివారం పీఏసీఎస్ హంగర్గ సొసైటీ ఆధ్వర్యంలో రైతుభరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ నారాయణ్‌రావు పటేల్ అధ్యక్షతన రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. రైతుభరోసాలను పది ఎకరాల వరకు అందించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయధికారి అంజీప్రసాద్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగనాథ్, డైరెక్టర్లు గజానంద్, పుండ్లీక్, అమోల్, మాజీ సర్పంచ్‌లు మాధవ్‌రావుపటేల్, సీఈవో భూమయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ముథోల్: నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని రైతు వేదికలో ఆదివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసా అమలుపై రైతు మహాజన సభను ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టారు. రైతు భరోసా పథకంపై క్షేత్ర స్థాయిలోకి వెళ్లి రైతుల అభిప్రాయం సేకరించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అంజిప్రసాద్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఈ అభిప్రాయ సేకరణను చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. రైతు బంధు అమలు ఎన్ని ఎకరాలకు ఏవిధంగా అమలు చేయాలని రైతులు తమ తమ అభిప్రాయాన్ని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఏవో అజ్మీరా భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో సాయరెడ్డి, ఏసీవో నాగేశ్వరరావు, ఏఈవో ప్రవీణ్, సిరాజ్, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

● 'సాగు చేసే భూములకే రైతుబంధు అందించాలి'

కుభీర్: రైతు సాగు చేసే భూములకు మాత్రమే రైతుబంధు పథకం వర్తింపజేయాలని మండల రైతులు తమ అభిప్రయాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ప్రత్యేక మహాజన సమావేశం నిర్వహించి రైతు బంధు పథకంపై రైతుల సలహాలు సూచనలు సేకరించారు. పలువురు రైతులు మాట్లాడారు. కేవలం చిన్న సన్నకారు రైతులకు, ఐదు ఎకరాల లోపు ఉన్నవారికి అన్ని, సాగు చేసే పదెకరాలకు ఇరవై ఎకరాలకు వరకు రైతు బంధు అందించాలని వేర్వేరుగా తమ అభిప్రాయాలను సమావేశంలో తెలిపారు. రైతులు తెలిపిన సూచనల నివేదికలను రూపొందించి ప్రభుత్వానికి పంపిస్తామని మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంగాచరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఏ నర్సయ్య, అసిస్టెంట్ రిజిస్టార్ జగదీష్, సీఈవో క్రాంతి కుమార్, డైరెక్టర్లు రైతులు నాయకులు, తదితరులున్నారు.

భైంసా రూరల్: రైతుబంధు పథకం 10 ఎకరాల వరకు ఇవ్వాలని సహకార సంఘం రైతులు కోరారు. ఆదివారం భైంసా మండలంలోని మీర్జాపూర్ సహకార సంఘంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం రైతు బంధు సమావేశంపై చర్చ, సలహాలు, సూచనలు అనే అంశంపై రైతుల అభిప్రాయాలను జిల్లా కోఆపరేటివ్ అధికారులు నర్సయ్య, జగదీష్‌లు అభిప్రాయం తీసుకోవడం జరిగింది. ఇందులో చైర్మన్ ఆమెడ దేవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చాకేటి లస్మన్న, డైరెక్టర్స్ కే.సాయినాథ్, చంద్రకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


పాల్గొన్న ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం ప్రతినిధులు

ఘనంగా భీమన్న దేవుడి పండుగ

భైంసా, జూన్ 30: పట్టణంలోని పురాణబజార్ ప్రాంతంలోని భీమన్న దేవాలయంలో ఆదివారం భీమన్న దేవుని పండుగ ఘనంగా జరిగింది.భైంసా ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పట్టణ పరిధిలో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా కాలనీల పరిధిలో సంఘ సభ్యులు శోభయాత్రగా ఇక్కడి ఆలయానికి తరలివచ్చారు. భీమన్న దేవుని విగ్రహానికి శోభయమానంగా ఆలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురియాలని, పంటలు బాగా పండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం సభ్యులు పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో ఆదివాసీ నాయకపోడ్ సంఘానికి సంఘ భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇదే క్రమంలో కోమరం భీమ్ విగ్రహ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందులో సంఘ ప్రతినిధులు సంబన్న, సునీల్, పోతన్న, రాందాస్, లక్ష్మణ్, సతీష్, దశరథ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాములు, నరేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

'పాత పెన్షన్ కోసం ఎంపీలకు లేఖ'

కుంటాల, జూన్ 30: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించేలా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకరావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎనిమిది ఎంపీలకు శనివారం లేఖ రాసినట్లు సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు అన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పి హామీ ఇచ్చి మేనిఫెస్టోలో చేర్చారని ఇచ్చిన హామీ మేరకు వీలైనంత త్వరలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎంపీలకు రాసిన లేఖలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. దాదాపు రెండు లక్షల పైచిలుకు సీపీఎస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఓట్లు వేశారని, కావున త్వరగా సీపీఎస్ రద్దు కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగులు తిరుపతి గౌడ్, నాగేష్, తదితరులు ఉన్నారు.

రైతులకు గడ్డి విత్తనాల పంపిణీ

తానూర్, జూన్ 30: మండలంలోని భోసి గ్రామంలో ఆదివారం డెయిరీ రైతులకు గడ్డి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఆర్‌డీ సంస్థ ఆధ్వర్యంలో గ్రామ ప్రతినిధి శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా గడ్డి విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు సీవోఎఫ్ఎస్ 31 గడ్డి రకాన్ని రైతులకు అందించామని ఈ గడ్డి పశువులకు మేతగా వేస్తే పశువులలో పాల ఉత్పత్తి పెరిగి పాల నాణ్యత మరింత మెరుగు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తానూర్ మండల కోఆర్డినేటర్ కాసు దత్తు, పెద్దసంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.


భోసిలో రైతులకు గడ్డి మందును అందజేస్తున్న దృశ్యం